ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు

- ఘనంగా రంజాన్ పండుగ
- ఖురాన్ బోధనలు చేసిన మత పెద్దలు
- అలయ్ బలయ్‌తో శుభాకాంక్షలు చెప్పుకున్న ముస్లింలు
- హాజరైన మంత్రి సురేఖ, మేయర్ సుధారాణి, నాయకులు

కరీమాబాద్‌లోని ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నెల రోజుల ఉపవాస దీక్షలు సోమవారం ముగియడంతో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మనీదులు, ఈద్గాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసం ముగింపు సూచికంగా ఆదివారం రాత్రి నెలవంక కనిపించింది. ముస్లింలు పరస్పరం ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కరీమాబాద్, మార్చి 31: వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ఈద్గాలో అధ్యక్షుడు ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో ముస్లింలు రంజాన్ పండుగ సందర్భంగా సామూహిక ప్రార్థనలు చేశారు. వేలాది మంది ముస్లింలు పాల్గొనగా ఒకరినొకరు అలయ్ - బలయ్ తీసుకున్నారు. హాజరైన అటవీ, దేవాదాయ, పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముస్లింలకు అండగా ఉంటానని చెప్పారు. ముస్లింల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఏటా ఈద్గాలో ఏర్పాట్లకు బల్దియా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. చాంద్‌పాషా, హసన్‌అలీబేగ్, గోరె భాయ్, మగ్దూమ్, అంజత్, సయ్యద్ మహబూబ్, ఖాదర్‌పాషా, గౌస్, యాకుబ్, దస్తగిరి, యాసిన్ పాల్గొన్నారు.

● పోచమ్మమైదాన్: వరంగల్ ఎల్‌బీ నగర్‌లోని ఘనీ అబ్దుల్ అజీజ్ ఈద్గాలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. మంత్రి కొండా సురేఖ హాజరై మాట్లాడుతూ ముస్లింలు పేదలకు చేసే దానధర్మాలు మానవాలికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎండీ సాధిఖ్, కార్యదర్శి ఎండీ అబ్దుల్లా మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, వరంగల్‌లో హజ్ హౌస్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ ఎండీ ఫుర్ఖాన్, కమిటీ బాధ్యులు షేక్ హుస్సేన్, సర్వర్‌పాషా, ఎంఏ ఖాదర్, మజీద్, మౌలానా అలీ ఖుర్ రెహ్మాన్ పాల్గొన్నారు.

● ఖిలావరంగల్: గ్రేటర్ వరంగల్ 36వ డివిజన్ చింతల్ ఈద్గాలో ముస్లింలు రంజాన్ సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాలో ఏర్పాట్లను ఎండీ షర్ఫోద్దీన్ చేయించారు. ఎండలకు అసౌకర్యం కలుగకుండా ప్రార్థనా స్థలంలో పండాలు వేశారు. మత పెద్దలు రెహమతుల్లా షరీఫ్, ఎండీ సిరాజోద్దీన్, అబ్దుల్ బారీ, ఎండీ సమియోద్దీన్, ఏఎం సలీం, అబ్దుల్ సుబాన్ పాల్గొన్నారు.

● నర్సంపేట: డివిజన్‌లోని ముస్లింలు నర్సంపేట పట్టణంలోని ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ ప్రాముఖ్యత, ఇస్లాం, మహ్మద్ ప్రవక్త బోధనలను మత పెద్దలు వివరించారు. రంజాన్ వేడుకల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలకు మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారు.

● ఖానాపురం: మండల వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు అలాయ్ బలాయ్ చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.

● వర్ధన్నపేట: ముస్లింలు ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రాష్ట్ర సహకార బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు ముస్లింల ఇళ్లకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

● రాయపర్తి: మండలంలోని గ్రామాల్లో ముస్లింలందరూ వేకువజామునే స్థానిక మసీదులకు వెళ్లి ఫజర్ నమాజ్ చదివారు. అనంతరం పాలు, చక్కెర, సేమియాతో చేసిన షీర్‌కుర్మాను ఇంటిల్లిపాది ఆరగించారు. కొత్త దుస్తులు ధరించి శివారుల్లోని ఈద్గాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు ముస్లింలకు ఖురాన్ సూక్తులను వినిపించారు. పార్థనల తర్వాత ముస్లిలందరూ పరస్పరం అలాయ్ బలాయ్ తీసుకున్నారు. రాయపర్తిలోని మసీద్-ఏ-నూర్, మసీద్-ఏ-ఆలంగీర్, మసీద్-ఏ-విద్యానగర్ సదర్‌సాహెబ్‌లు మహ్మద్ హుస్సేన్, అమ్జద్ ఖాన్, అబ్దుల్ రెహమాన్, మతగురువులు ఆసిఫ్, నియాజ్, జావేద్‌అలీ, ముస్లింలు మహ్మద్ బాషామియా, రఫీక్, చాంద్‌పాషా, రఫీ, జాహంగీర్, యూసుఫ్, సలీం, రియాజుద్దీన్, అస్గర్‌అలీ, చాంద్‌మియా, ఇక్బాల్, యాకూబ్‌పాషా, రజాక్ పాషా, షబ్బీర్, రహీమొద్దీన్, మైనొద్దీన్, యాసిన్, వసీం, చాంద్‌పాషా, మొయిన్, షకీల్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

● సంగెం: మండలంలోని ముస్లింలు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హిందూ ముస్లింలు ఒకరి కొకరు అలయ్ బలయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ఇస్మాయిల్, ఖాజాపాషా, ఎండీ పాషా, మన్సూర్‌అలీ, బషీర్, సోహెల్, కరీమ్, మైనొద్దీన్, సైఫోద్దీన్, జాఫర్, ఫక్రుద్దీన్, ఫసియొద్దీన్, అమ్జద్, రఫి పాల్గొన్నారు.

● గిర్మాజీపేట: రంజాన్ సందర్భంగా మండిబజార్‌లోని ముస్లింలు ఒకరినొకరిని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముస్లింలను కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. బస్వరాజు శ్రీమాన్, చాగంటి శ్రీనివాస్, జన్ను శ్యామ్ పాల్గొన్నారు.

● నల్లబెల్లి: మండల కేంద్రంలోని ఈద్గాకు అన్ని గ్రామాల ముస్లింలు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హిందువులు, ముస్లింలు అలాయ్ బలయ్ తీసుకుంటూ ఈద్‌ముబారక్ చెప్పుకున్నారు. మాజీ సర్పంచ్ నానెబోయిన రాజారాం, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.


రాయపర్తి: ముస్లింలతో ప్రార్థనల్లో దయాకర్‌రావు

చారిత్రక మసీద్ పరిరక్షణకు కృషి
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి/పర్వతగిరి: ముస్లింలు రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం రాయపర్తి శివారు కొండూరు రోడ్డులోని చారిత్రక మసీద్-ఏ-విద్యానగర్ (మసీద్‌గడ్డ)లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈద్ ముబారక్ చెప్పేందుకు వచ్చారు. మసీద్‌ను చూసి క్రీస్తు శకం 17వ శతాబ్దంలో ఔరంగజేబు హయాంలో హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని కుతుబ్‌షాహీ వంశస్తులు ఈ ప్రాంతంలో నిర్మించారని, సుమారు 800 ఏళ్లు గడిచినా చెక్కు చెదరలేదన్నారు. మసీద్ రహదారిని సమీపంలోని రైతులు కబ్జా చేస్తున్నట్లు ఎర్రబెల్లికి దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌తో మాట్లాడి నక్ష ప్రకారం మసీద్‌కు రహదారి ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మసీద్-ఏ-విద్యానగర్‌కు చేరుకుని ముస్లింలకు ఈద్ ముబారక్ తెలియజేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్వతగిరిలో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రైతు బంధు జిల్లా మాజీ కోఆర్డినేటర్ చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, రాయపురం రమేశ్, మాజీ సర్పంచ్ బోట్ల కిష్టయ్య, మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి సదానందం, రంగు కుమార్, అర్కం కుమార్, బీఆర్ఎస్ యూత్ నాయకులు బోట్ల శ్రీకాంత్, పూల్లూరి రజినీకాంత్, చిన్నపెల్లి అజయ్ పాల్గొన్నారు.

● నెక్కొండ: మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లింలు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్‌రెడ్డి, ఉస్మానియా మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్, ఎండీ అన్వర్, షమీం షఫిక్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఈద్గాలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌నభి, సొసైటీ మాజీ చైర్మన్లు మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈదునూరి యాకయ్య, ఈదునూరి వెంకన్న పాల్గొన్నారు.

● గీసుగొండ: మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16 డివిజన్లలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లింలు ఈద్గాలకు వెళ్లి ప్రత్యేకంగా నమాజ్ చేశారు. ఒకరు నొకరు అలయ్ బలయ్ తీసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ముస్లిం మతపెద్దలు ఖురాన్ చదివి వినిపించారు.

నర్సంపేట : మత గురువు ప్రసంగాన్ని వింటున్న ముస్లింలు

పోచమ్మమైదాన్: ఎల్‌బీ నగర్ ఈద్గాలో మంత్రి సురేఖ

ఖిలావరంగల్: చింతల్ ఈద్గాలో ప్రసంగిస్తున్న ముస్లిం మత పెద్ద

సంగెం: చింతలపల్లి ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు

నెక్కొండ: రంజాన్ వేడుకల్లో అబ్దుల్‌నభి, బీఆర్ఎస్ నాయకులు

నెక్కొండ: ఈద్గా ప్రార్థనల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

వర్ధన్నపేటలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నల్లబెల్లి: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై ఈద్గాలో నిరసన

కరీమాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ఈద్గాలో సోమవారం ముస్లింలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు, ప్లకార్డులు ప్రదర్శించారు. రంజాన్ పండుగ సందర్భంగా ఫోర్ట్ రోడ్డులోని ఖిలావరరంగల్ ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇక్కడ పలువురు స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సభ్యులు ఫ్లెక్సీలు, ప్లకార్డులను ప్రదర్శించి నిరసన తెలియజేశారు. మంత్రి కొండా సురేఖ రాగా వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుతున్న తమకు మద్దతు ఇవ్వాలని కోరగా సంఘీభావం తెలిపారు. వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పూర్తిగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న యువకులకు మద్దతు తెలుపుతున్న మంత్రి సురేఖ, మేయర్ సుధారాణి


కమాల్‌పాషా ఘడీ పీఠాధిపతి షోయబ్‌బాబాలో నరేందర్

పీఠాధిపతులను కలిసిన నన్నపునేని

కరీమాబాద్, మార్చి 31: రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పీఠాధిపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉర్సులోని నయాఘడీలో వందల ఏళ్ల నాటి ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్‌బాబా, ఉర్సులోని కమాల్‌పాషా ఘడీ పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ ఎహియాపాషా ఖాద్రీ (షోయబ్‌బాబా)ని కలిసి అలయ్ బలయ్ తీసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సాదిక్, మోడెం ప్రవీణ్, పొగాకు సందీప్, పూజారి విజయ్‌కుమార్, బజ్జూరి వాసు ఉన్నారు.

సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలి


సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద

నర్సంపేట, మార్చి 31: మండలంలోని గురిజాల గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కలెక్టర్ సత్యశారద సోమవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సన్న బియ్యాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేశ్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, ఏవో కృష్ణకుమార్, ఐకేపీ ఏపీఎం కుందేళ్ల మహేందర్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దారావత్ మోహన్‌నాయక్ ఉన్నారు.

మైనార్టీ గురుకులాన్ని తనిఖీ చేసి కలెక్టర్

నర్సంపేట, మార్చి 31: పట్టణంలోని ద్వారకపేట మైనార్టీ గురుకులాన్ని కలెక్టర్ సత్యశారద సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సమస్యలు అడిగితెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలు ఎలా రాస్తున్నారని ఆరా తీశారు. పదో తరగతి తర్వాత ఏయే కోర్సులు తీసుకుంటారని విద్యార్థులతో మాట్లాడారు. వంట గదిని పరిశీలించి భోజనం నాణ్యతను పరిశీలించారు. స్టోర్‌రూం అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. గురుకులంలోని ఫిర్యాదుల పెట్టెను పరిశీలించిన కలెక్టర్ అందులో ఓ విద్యార్థి పీఈటీపై ఫిర్యాదు చేయడం చూశారు. పీఈటీ మేడం తరుచు తిడుతోందని, చదవడానికి ఇబ్బందులు పడుతున్నట్లు ఉండటంతో కలెక్టర్ విచారణ చేపట్టారు. పీఈటీ లిఖిత పూర్వకంగా వివరణ ఇస్తూ ఈనెల 3న కలెక్టరేట్‌కు వచ్చి కలవాల్సి ఉంటుందని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేశ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

మూల్యాంకనం డబ్బులు చెల్లించాలి

గిర్మాజీపేట, మార్చి 31: గత ఏడాది పదోతరగతి వార్షిక పరీక్షల మూల్యాంకనం డబ్బులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడంతో పలువురు ఉపాధ్యాయులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు బుధవారంతో ముగుస్తుండగా ఈ ఏడాది మూల్యాంకన క్యాంప్ కూడా ప్రారంభం కానున్నందున గత ఏడాది డబ్బులు ఇంకా అకౌంట్లలో జమకాకపోవడం శోచనీయం. గడిచిన సంవత్సరం స్పాట్ వ్యాల్యూయేషన్ క్యాంప్‌లో దాదాపు వెయ్యి మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెంటనే డబ్బులు చెల్లించకుంటే ఈ ఏడాది స్పాట్ వ్యాల్యూయేషన్ క్యాంప్ అడ్డుకుంటామని ఉపాధ్యాయులు బాహాటంగానే హెచ్చరిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయుల అకౌంట్లలో జమచేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరాయి.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

నర్సంపేట, మార్చి 31: బస్సులో ప్రయాణికుడు మరిచిపోయిన విలువైన సెల్‌ఫోన్‌ను అతడికి అందజేసి ఆర్టీసీ ఉద్యోగులు నిజాయితీ చాటుకున్నారు. నర్సంపేట డిపోకు చెందిన బస్సు సోమవారం నర్సంపేట నుంచి హనుమకొండకు వెళ్లింది. నర్సంపేట మండలం భాంజీపేటకు చెందిన కొయ్యల ప్రవీణ్ ఈ బస్సు ఎక్కి వరంగల్ బస్టాండ్‌లో దిగాడు. సుమారు రూ.20వేల విలువైన సెల్‌ఫోన్‌ను బస్సులో మరిచిపోయాడు. గమనించిన కండక్టర్ ఓరుగంటి కొమ్మాలు, డ్రైవర్ జీఎస్ పాణి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో కంట్రోలర్ వనపర్తి శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ వీరన్న సమక్షంలో అతడికి అందించారు.

పూర్వ విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళనం

సంగెం, మార్చి 31: మండల కేంద్రంలోని రవిచంద్ర హైస్కూల్‌లో సోమవారం 2011-2012లో పదోతరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కాసం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గురువులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. గురువులు చంద్రారెడ్డి, విజయలక్ష్మి, క్రాంతి కుమార్, రాజు, విష్ణువర్ధన్, వీరస్వామి, మల్లయ్యను సత్కరించారు.

దగ్ధమైన మక్కజొన్న పంట పరిశీలన

నెక్కొండ, మార్చి 31: మండలంలోని అలంకానిపేటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చిన్నాల అయిలయ్య మక్కజొన్న పంట ఇటీవల దగ్ధమైంది. దగ్ధమైన పంటను సోమవారం పరిశీలించిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు మాదాసు రవి మాట్లాడుతూ 29న 11 కేవీ విద్యుత్‌లైన్, త్రీఫేస్ విద్యుత్‌లైన్‌లు గాలికి తగిలి నిప్పులు రావడంతో ఎకరన్నర పంట దగ్ధమైనట్లు తెలిపాడు. రైతుకు రూ.లక్షన్నర నష్టం వాటిల్లిందని పేర్కొన్నాడు. రైతుకు నష్టపరిహారం అందించి, విద్యుత్ లైన్లు సరిచేయాలని కోరారు.

యువకుడిపై కత్తితో దాడి

ఖిలావరంగల్, మార్చి 31: ప్రేమ వ్యవహారంలో మధ్యవర్తిగా ఉన్నాడనే అనుమానంతో శివనగర్ మైసయ్యనగర్‌కు చెందిన యువకుడు వినయ్‌పై పాడిమల్లారెడ్డినగర్‌కు చెందిన ఓ వ్యక్తి కత్తితో దాడి చేసి గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు. మిల్స్‌కాలనీ పోలీసులు చేరుకొని తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

స్టేషన్‌రోడ్డులో నిలిచిన మురుగునీరు


స్టేషన్‌రోడ్డులో పారుతున్న మురుగునీరు

వరంగల్ చౌరస్తా, మార్చి 31: రోడ్డుపై పారుతున్న మురుగునీటితో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. సోమవారం వరంగల్ స్టేషన్ రోడ్డులో మురుగునీరంతా రోడ్లపైకి చేరింది. వాహనదారులు, బాటసారులు అవస్థలు పడుతున్నారు. పండుగరోజు కావడంతో కుటుంబ సమేతంగా వాహనాల్లో వెళ్తున్న ప్రజలు మురుగునీరు చూసి అసహనం వ్యక్తం చేశారు. వరంగల్ స్టేషన్‌రోడ్డులో మురుగునీరు తరుచూ రోడ్డుపై పారుతోందని ప్రజలు పేర్కొన్నారు. అధికారులు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

నర్సంపేట, మార్చి 31: పాత తహసీల్దార్ కార్యాలయంలో ఎంఎస్పీ, డీబీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. వరంగల్ రోడ్డు సర్వే నంబర్ 813లోని అంబేద్కర్ నగర్‌లో గుడిసెలు వాసులకు పట్టాలు ఇవ్వాలని విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి సాంబరాతి మల్లేశం డిమాండ్ చేశారు.

సూచిక బోర్డు చోరీ

కరీమాబాద్, మార్చి 31: వరంగల్ మహానగరపాలక సంస్థ నగరంలో ఏర్పాటు చేసిక సూచిక బోర్డులు చాలాచోట్ల చోరీకి గురవుతున్నాయి. సాకరాశికుంట వద్ద సూచికబోర్డు విరిగి కొంతకాలంగా కిందపడి ఉంది. దాన్ని గుర్తుతెలియని వ్యక్తులు విరగ్గొట్టి తీసుకెళ్లే క్రమంలో మహానగరపాలక సంస్థ సిబ్బంది అరవడంతో బోర్డుకు ఉన్న పైపు తీసుకెళ్లారు. వారిని సిబ్బంది వెంబడించగా పరారయ్యారు.

పేకాట ఆడుతున్న 11 మంది అరెస్ట్

నర్సంపేట, మార్చి 31: పట్టణంలోని సర్వాపురంలో పేకాట స్థావరంపై పోలీసులు సోమవారం దాడి చేశారు. ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్సైలు గూడ అరుణ్‌కుమార్, రవికుమార్ ఆధ్వర్యంలో దాడి చేశారు. పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.8,080 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట, మార్చి 31: తెలుగు సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా కమిటీ అధ్యక్షుడు ఓం ప్రకాశ్ ఆచారి, ఆచార్యులు కిరణ్, విక్రం, పద్మ, అక్షయ, రోహిని, రావణ ఉన్నారు.

దేవాలయ నిర్మాణానికి ఎర్రబెల్లి విరాళం

పర్వతగిరి, మార్చి 31: మండలంలోని వడ్లకొండలో రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన ఏప్రిల్ 2న ప్రారంభం కానుంది. ఆలయ నిర్మాణ కమిటీ, మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్ ఆధ్వర్యంలో దేవాలయం ప్రతిష్ఠాపన ప్రారంభానికి రావాలని సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఆహ్వానం అందించారు. ఎర్రబెల్లిని శాలువాతో సత్కరించగా రూ.50,116 విరాళం అందించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు, చందసాని సమ్మయ్య, కరిమిళ్ల దేవేందర్‌రావు, జుట్టుకొండ రమేశ్, జుట్టుకొండ రాజు, దాడి లింగయ్య, కరిమిళ్ల దుర్గారావు, జుట్టుకొండ చిన్న నర్సయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, దాడి వినయ్, పొడిశెట్టి దేవేందర్, జుట్టు కొండ నాగయ్య, పంతంగి శంకర్, పోకల రాకేశ్ పాల్గొన్నారు.

కారు బీభత్సం.. రెండు బైక్‌లు ధ్వంసం

ఖిలావరంగల్, మార్చి 31: ఓరుగల్లు కోటలో సోమవారం సాయంత్రం ఓ కారు బీభత్సం సృష్టించింది. కారు వేగంగా నడుపుతూ హల్‌చల్ చేయగా పర్యాటకులు భయంతో పరుగులు పెట్టారు. మరికొందరు రాతికోట మెట్లు ఎక్కారు. డ్రైవర్ వేగంగా కారు నడపగా రోడ్డు పక్కన పార్కింగ్ చేసి బైక్‌లను ఢీకొట్టగా చెట్ల పొదల్లోకి వెళ్లి పడ్డాయి. రెండు బైక్‌లు ధ్వంసమయ్యాయి. అక్కడున్న యువకులు బైక్‌లపై వెంబడించి పోలీసులకు సమాచారం చేరవేశారు. పోలీసులు చేరుకొని ధ్వంసమైన బైక్‌లతోపాటు కారణమైన కారును స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

రూ.80కోట్లు దాటిన ఆస్తి పన్ను వసూళ్లు

వరంగల్, మార్చి 31 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నులు రూ.80కోట్లకు పైగా వసూలైనట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. సోమవారం రాత్రి ఆశోకా హోటల్ సమీపంలోని మీసేవా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పన్నుల వసూళ్ల తీరును పరిశీలించారు. ఆర్థిక సంవత్సరం ముగియడంతో నెల రోజులుగా పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. బల్దియా ఆస్తి పన్నుల డిమాండ్ రూ.117.51కోట్లు ఉండగా అందులో రూ.80కోట్లకు వసూలు చేశారు. ఇంకా సుమారు రూ.37కోట్ల బకాయిలు ఉన్నట్లు తెలిపారు. ఆస్తి పన్నుల్లో 64శాతం వసూళ్లు చేశారు. రాత్రి 9 గంటల వరకు వసూళ్ల వివరాలను అధికారులు వెల్లడించారు. చాలా మంది సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండటం, కొన్ని చెక్కులు రావడంతో పన్నుల వసూళ్ల మరిం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కాగా, ఆస్తి పన్నుల ఆపరాధ రుసుముపై 90శాతం రాయితీకి చివరి రోజు పన్నుల వసూళ్లు భారీగానే జరిగాయి. ఒక్క రోజులోనే కాశీబుగ్గ, కాజీపేట పరిధిలో సుమారు రూ.2కోట్లు వసూలైనట్లు అధికారులు తెలిపారు. రాత్రి 10.30 గంటల వరకు సర్కిల్ కార్యాలయాలు, మీ సేవా సెంటర్లు తెరిచి ఉంచాలని బల్దియా సిబ్బందికి అధికారులు అదేశించారు. దీంతో రాత్రి 9 గంటల సమయంలో మేయర్ గుండు సుధారాణి కాశీబుగ్గ సర్కిల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ పన్నుల వసూళ్లను పరిశీలించారు. డిప్యూటి కమిషనర్ ప్రసన్నరాణి, ఆర్వో షహజాదీ బేగం ఉన్నారు.

గ్రూప్-1లో భవ్యకు 9వ ర